

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 6 జనవరి 2025 పేజీలు 8


# ప్రజావాణి ఫిర్యాదులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వి.చంద్రశేఖర్




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పెండింగ్ సమస్యలను వారంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ,ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా డి ఆర్ డి ఓ, గృహ నిర్మాణ శాఖ పీడీలు లాప్టాప్ తో సహా ఒక మనిషిని ప్రజావాణిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి సోమవారం ముఖ్యమైన అంశాలు, నివేదికలు, పథకాల అమలు తదితర అంశాల పై ప్రజావాణి తర్వాత జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సమీక్షించడంజరుగుతుందని, ఇందుకు సంబంధించిన సమాచారంతో జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు .సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకుగాను జిల్లా కేంద్రంలో రెండు వేదికలను గుర్తించడం జరిగిందని, (మిగితా వార్త 2వ పేజీలో)

# మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో మహిళ క్యాంటీన్స్ వల్ల మహిళలు అభివృద్ధి తో పాటు గౌరవం పెరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం రోజు అసెంబ్లీలో మాట్లాడారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో భక్తులు ఎక్కువ వస్తుంటారు కావున మహిళా క్యాంటీన్లను యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ని కోరడం జరిగింది.దీని ద్వారా యాదగిరిగుట్ట పరిసర ప్రాంత మహిళలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది. కావున ప్రభుత్వం తరపున మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరారు.మన ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళకు పెద్దపీట వేయడం వల్ల సర్పంచ్ ఎన్నికల్లో 70% శాతం మెజార్టీ రావడం జరిగింద౯న్నారు. .ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,మహిళలకు పెట్రోల్ బంకులకు ఓనర్లను చేయడం, (మిగితా వార్త 2వ పేజీలో)

# ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజా వాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజవాణి పెండింగ్దరఖాస్తులనుకూడా పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులనుఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూసమస్యలకి సంబందించి 26 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, డిడబ్ల్యూఒ 5, డిఆర్డి ఏ 3 మి లిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చా యని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్, ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, మహిళా సంక్షమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, జిల్లా వెటర్నరీఅధికారి శ్రీనివాస్, సిపిఓ కిషన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, హాజరైనారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

## -కలెక్టర్ హనుమంతరావు



**రాజపేట,మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశాలు చేపట్టా లని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రాజపేట మండలంలోని బసంతా పురం, నర్సాపురం గ్రామాల్లో అకస్మికంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తి అయిన పనులకు బిల్లువచ్చాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేస్తే బిల్లులు వస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు మెండు రత్నమాల, ఏమ్మ శిరీష నాగరాజు, ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కిషన్,హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

# రహదారి భద్రత జీవితానికి రక్షణ

## నిబంధనలన్నీ నిండు ప్రాణాలు కాపాడేందుకే
## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు
## ప్రమాదాల నివారణే లక్ష్యం
## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి :ఎస్సై వెంకట్ రెడ్డి




**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** రహదారి భద్రత జీవితానికి రక్షణ అని, రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైఉందని తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం తిరుమలగిరి చౌరస్తాలో వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారో త్సవాలను ప్రతి ఏడాది నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెంట్ ధరించండి అలాగే వాహనాలలో ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీస్కువాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నికోలస్, హరిబాబు , ప్రసాద్ , మురారి సైదులు , రమేష్ వాహనదారులు ప్రయాణికులు విద్యార్థులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబంధించి, వార్డుల ప్రకారం విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాల సూచనలు, సలహాలను తెలుపాలని మున్సిపల్ పరిధిలోని అన్ని రాజకీయం పార్టీ ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ రాజకీయం పార్టీల ప్రతినిధులు ఏ వార్డులో ఓటరును అదే వార్డులో ఉండేలా చూడాలని సూచించారు.1 వ వార్డులోని గాంధీ నగర్ లని పోలింగ్ బూత్ గతంలో గ్రంథలయ కార్యాలయము ఉన్న అందులో మౌలిక వసతులు లేవని, ఆ పోలింగ్ బూతును జడ్పీ హైస్కూల్లోనికి మార్చాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, వివిధ రాజకీయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్య

**చిలుకూరు, మేజర్ న్యూస్:**





మండల పరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామానికి చెందిన మామిడి అపూర్వ ( అప్పు) వయసు 18 సంవత్సరాలు, తండ్రి రామకృష్ణ, సూర్యాపేటలో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతోంది. సూర్యాపేటలో వెంకటేశ్వర కాలనీ లో ఆమెఉంటున్న ఇంటిలో తన బెడ్ రూమ్ లో ఉన్న ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని చనిపోయినది. మృతురాలు కు చదువుకోవటం ఇష్టం లేద ని చదువు తనకు భారముగా ఉన్నదని తనకు తానుగా చేసుకుంటున్నానని సూసైడ్ లెటర్ రాసిపెట్టి చనిపోయినదని ఆమె అన్న వంశీ చంద్ర రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివతేజ్, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురపాలిక ముసాయిదా ఓటర్ జాబితాపై సమావేశం
## -పుర కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి



**చౌటుప్పల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, 2026 పురపాలిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పురపాలిక సంఘ పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటర్ జాబితాపై పుర కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ముసాయిదా ఓటర్ జాబితాలో గల తప్పులు, చనిపోయిన వారి పేర్ల పరిశీలన, ద్వంద్వ నమోదులు, పోలింగ్ స్టేషన్ ల మార్పులు తదితర అంశాలపై అభ్యంతరాలు, సూచనలు తెలుపవలసిందిగా ఆయా రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు.వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తుది ఓటర్ల జాబితాను రూపొందించి ఈ నెల 10న విడుదల చేస్తామని కమిషనర్ వారికి తెలిపారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పుర మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ ఓ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**మునగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముద్దుల చెరువు స్టేజి వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై బస్సు ద్విచక్ర వాహనం ఢీ కొనిఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కలుకువ గ్రామానికి చెందిన దొంత గాని రవి వృత్తిరిత్త ఆర్ఎంపి కావడంతో మండలంలోని విజయరామ పురం గ్రామంలో రోగులకు ప్రథమ చికిత్స చేసి ఇంటికి వస్తుండగా ముద్దు ల చెరువు స్టేజి వద్ద మార్గమధ్య లో పల్లె వెలుగు బస్సు బైక్ రెండు ఢీకొనడంతో కింద పడిన రవి బాబు కి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కోదాడ తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

అలాగే వార్డు సభ్యులకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి సంబంధిత మున్సిపల్ మండలాల ప్రత్యేక అధికారులు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి నిర్దేశించిన ప్రొఫార్మ లో నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు సంబంధించిన సమస్యలన్నీ అడిగి తెలుసుకుని పంపించాలన్నారు .గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు మెరుగు కావాలని చెప్పారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు. ముఖ్యమైన ప్రభుత్వ పథకాల పై ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, నెలకు ఒకసారి తహసిల్దార్లు, ఎంపీడీవోలతో విడి విడిగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అధికారు లందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్ డీ ఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సోమవారం 118 ఫిర్యాదులు స్వీకరించగా, జిల్లా అధికారులకు 65,రెవిన్యూ అధికారులకు 53 ఫిర్యాదులు వచ్చాయి.

## మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం వల్ల మహిళలకు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు.గత 10ఏళ్ల పాలనకు ఈ రెండు సంవత్సరాల పాలనలో మహిళలు కాంగ్రెస్ అంటే మా కుటుంబం అనే ఆలోచనతో మద్దతు ఇవ్వటం జరిగిందన్నారు.గత ప్రభుత్వం విస్మరించిన వడ్డీలేని ఋణలు,ఇప్పటికి మన ప్రభుత్వం మూడు దఫాలుగా ఇవ్వడం జరిగిందని.దీని ద్వారా మహిళలు ఆర్థిక బలోపేతం అవుతారన్నారు.గ్రామాల్లో ఇందిరమ్మ చీరలు మహిళ సంఘాలకే వస్తాయనే ఆలోచనలో ఉన్నారని 18 సంవత్సరాలు నిండి,90 సంవత్సరాల వృద్ధ మహిళలకు కూడా చీరలు ఇవ్వాలని కోరారు .గత ప్రభుత్వం 60 రూపాయల చీరలు పంచి మహిళల ఆత్మగౌరవం దెబ్బ తీసారని,మన ప్రభుత్వం నేతన్నలతో నెచిన ఈ విలువైన చీరను అర్హులైన మహిళలందరికీ ఇవ్వాలని కోరారు.తల్లి ఇంటి నుండి మాఅన్న రేవంతన్న పంపిస్తున్న చీర కట్టుకోవాలని మహిళలు సంతోషిస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



**చిలుకూరు, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జండా దిమ్మె కూల్చివేత ఘటనపై కొన్ని టీవీ చానళ్లు వాస్తవాలను వక్రీకరించి, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడాన్ని సహించేది లేదని సోమవారం విలేకరులకు తెలిపారు. చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కీత వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు, లు ఖండించారు. కొండాపురం లో బి ఆర్ ఎస్, పార్టీకి చెందిన జండా దిమ్మెను వారి పొత్తు పార్టీ అయిన సిపిఎం కార్యకర్త తన సొంత ట్రాక్టర్ తో కూల్చివేశారని, ఇది ఆ రెండు పార్టీల మధ్య ఉన్న అంతర్గత వ్యవహారం అని, ఈ ఘటనలో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేకపోయినా ఈరోజు ఐ న్యూస్, టీ న్యూస్ చానళ్లు కావాలని కాంగ్రెస్ నాయకులే ఈ పని చేశారని తప్పుడు వార్తలు ప్రచారం చేయటం దురదృష్టకరమని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీపై ఇలాంటి నిందలు వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. శాంతియుత రాజకీయాలకు నిలువైన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని, మీడియా సంస్థలు వాస్తవాలను తెలుసుకొని వార్తలు ప్రసారం చేయాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ హక్కును హరించే జీ రాం జీ చట్టాన్ని రద్దు చేయాలి

**హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్:** ఉపాధిని హరించే జీ రాం జీ చట్టాన్ని రద్దు చేసి, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక అమరవీరుల స్మారకభవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జీరాంజీ చట్టాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సైదులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జీ రాం జీ చట్టాన్ని తేవడం గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు, కూలీలకు చేసిన నమ్మక ద్రోహమని, ఇది దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎవరో దయ దక్షణాల మీద రాలేదని అది ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హక్కు అని అన్నారు.పని అడిగితే పని ఇవ్వాల్సిందే అనే బాధ్యతను ప్రభుత్వం పై మోపిన చట్టమని అలాంటి హక్కు ఆధారిత చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు.ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం కేంద్ర ప్రభుత్వ ఇష్టానుసారంగా ఇవ్వబడే భిక్షగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజులలోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పని పొందే హక్కుగా ఉన్న చట్టాన్ని కార్పోరేట్ శక్తుల కోసం కూల్చివేశారని, పేదల ఉపాధిపై వారి జీవనంపై బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ మోడల్‌ను అమలు చేసిందని విమర్శించారు.మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈ రోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపి మతతత్వ రంగును పులమటానికి రాంజీ వచ్చే విధంగా బిల్లును తీసుకొచ్చారని తెలిపారు.నాడు రైతాంగానికి వ్యతిరేకంగా మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఇచ్చిన స్ఫూరితో 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించడానికి జీ రాంజీ చట్టాన్ని రద్దు కోసం రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు,ప్రజా సంఘాలు,అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాద శక్తులు, అందరూ ఐక్యంగా ఈ పోరాటంలో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి. బ్రహ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం. శ్రీను, వట్టెపు సైదులు,తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,రేపాకుల మురళి, వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు గుండు సైదయ్య, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకట్ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తంగేళ్ల గోపరాజు,తురక వీరయ్య,సిఐటియునాయకులు ఇంటి తిరపయ్య,పంగ వెంకట్, గుగ్గిళ్ళ నరసింహారావు, కుక్కడపు వెంకన్న,కనుకుంట్ల నరేష్ పాల్గొన్నారు.



## బీరెల్లిగూడెంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని బీరెల్లిగూడెం గ్రామంలో సోమవారం సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్ ఉప సర్పంచ్ దోటి వెంకటేశ్వర్లుతో కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామాభివృద్ధికి సమిష్టి కృషితో గ్రామంలోని రోడ్ల వెంట ఉన్న అనవసరమైన చెట్లు, పొదలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. దీంతో గ్రామంలో పరిశుభ్రతతో పాటు రాకపోకలకు కూడా సౌలభ్యం ఏర్పడింది.గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కవిత శేఖర్, మహారాజ్, రమ్య రాంబాబు, సుజాత అశోక్, శంకర్అన్నారు. దోటి శ్రీనివాస్, దాసరి రాములు, దాసరి సత్యనారాయణ, వేంపల్ల రాజమల్లు, లింగస్వామి, నరసింహ, సత్తయ్య, వెంకన్న, పరమేష్, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ 2026 క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



చింతలపాలెం, మేజర్ న్యూస్ః చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్,డైరీలను మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని విద్యాభివృద్ధికి ఎస్టీయూ ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.జిల్లాలో చింతలపాలెం మండలాన్ని విద్యా పథంలో అగ్రస్థా నంలో నిలపడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణ రెడ్డి , చింత్రియాల రవి , ఎస్టీయూ రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ వెంకటరమణ, జిల్లా నాయకులు ఓరుగంటి నాగేశ్వరరావు, క్రాంతి కుమార్, అజ్మీర బాలు, మంచికంటి కళావతి, మానస, నాగు, సురేష్, నారాయణరావు, శ్రీనివాసాచారి, నిర్మలా కుమారి, ఉస్మాన్, పెండెం శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



బీబీనగర్,మేజర్ న్యూస్: ఆర్‌బిఎస్‌కే భువనగిరి టీం ఏ ఆధ్వర్యంలో మండలంలోని జమీలాపేట్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించగా కంటి లోపానికి సంబంధించిన 14 మంది పిల్లల్ని గుర్తించారు .ఈ కార్యక్రమంలో డి ఐ ఓ ఆర్ బి ఎస్ కే పీఏ డాక్టర్ రామకృష్ణ పాల్గొని పిల్లలకు కంటిలోపాల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు,రమాదేవి, మహాలక్ష్మ, ప్రధానోపాధ్యాయులు సురేష్ రెడ్డి,గాయత్రి, పాల్గొన్నారు.

## అబ్బిరెడ్డిగూడెం సబ్ సెంటర్లో డాక్టర్‌ను నియమించాలి




**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో గల సబ్ సెంటర్ లో డాక్టర్ ని నియమించాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాకుబ్ అధికారులను డిమాండ్ చేశారు .సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో ఆధ్వర్యంలో సబ్ సెంటర్ ముందు గ్రామ ప్రజలతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్బంగా యాకూబ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో ఒక హెల్త్ సబ్ సెంటర్ ని ఏర్పాటు చేశారు కానీ ఈ సెంటర్లో ఆశా వర్కర్స్ తో ఈ సెంటర్ ని నడుపుతున్నారు ఈ సెంటర్లో కనీసం ఒక స్టాఫ్ నర్స్ కూడా నియమించకపోవడం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ఆందోళన వ్యక్తం చేశారు 2000 జనాభా గలిగిన గ్రామంలో కనీసం ఒక స్టాఫ్ నర్స్ లేదు ఒక వారానికి ఒకసారి డాక్టర్ కూడా లేదు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వెంటనే ఈ సెంటర్ కి ఇన్సులిన్ కూడా లేదు ల్యాబ్ టెక్ని టెక్నీషియన్ కూడా లేదు సామాన్యులకు జ్వరం వస్తే ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళవలసి వస్తుందని అన్నారు.వెంటనే ఈసబ్ సెంటర్లో అన్ని టెస్టులు చేసే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీపీ టాబ్లెట్స్ కూడా లేవు ఒక పేరు సెట్ మాల్ తప్ప ఏ మెడిసిన్ కూడా లేవు ఈ కార్యక్రమంలో ఎడవెల్లి గడ్డి రెడ్డి బజ్జురి నారాయణరెడ్డి బెజ్జం జానయ్య నూకల లింగమ్మ చల్ల సోమయ్య ఎడవెల్లి వెంకటమ్మ గోళ్ళ లింగమ్మ లచ్చి వాళ్ళ సుగుణమ్మ పెంటమ్మ రజియా బేగం మాదా మేరమ్మ ఎడవెల్లి లక్ష్మమ్మ నంద్యాల పద్మ బి వెంకమ్మ టేకుమట్ల లలిత కుసుమ బిక్షమారె బెజ్జం వెంకమ్మ పాల్గొన్నారు. గుణగంటి సైదమ్మ పరహత్వేగం యాట ఉప్పమ్మ పాల్గొన్నారు.

## వీధి కుక్కల తరలింపు

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**

కొన్ని సంవత్సరాలుగా మర్రిగూడ మండల కేంద్రంలో వీధి కుక్కలు హల్చల్ చేస్తూ చిన్నారులపై అటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. ఇళ్ల నుంచి చిన్నపిల్లలు బయటికి వెళ్లాలంటే బిక్కు బిక్కుమంటు వెళ్లే పరిస్థితి. నూతనంగా ఎంపికైన సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ ఈ సమస్యను గుర్తించి శాశ్వతంగా కుక్కల బెడద ఉండొద్దని ఇక్కడి నుండి కుక్కలను వేరే చోటు కు తరలించారు. సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ తీసుకున్న నిర్ణయానికి గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్ః** అడవిదేవులపల్లి మండలంలో అర్హత కలిగిన లబ్దిదారులకు వెంటనే ఇశీదిరామ్మా ఇల్లు లు మంజూరు చేయాలని, అదే విధంగా ఒకే కుటుంబం కి చెందిన వారు అందరూ ఇల్లు కట్టుకొనే పరిస్థితి లేక ఒక్కటే ఇంట్లో ఉంటే వారిని కూడా అనర్హత గా గుర్తించి యల్ త్రిలో చేర్చడం వలన వారు ఇశీదిరామ్మా ఇల్లు కట్టుకోలేక నిరుపేదలు ఒక్కే కుటుంబంలో ఉండలేక పోతున్నారు ఈ విషయం మండలం ఎంపీడీఓ గుర్తించి మళ్ళీ సర్వే చేయించి అర్హులైన నిరుపేద లైన ఎస్సీ.ఎస్టీ. బీసీ. మైనారిటీ. లను గుర్తించి ఇశీదిరఅబశ్రీశ్రీమ్మఅబశ్రీశ్రీ ఇల్లు లు మంజూరు చేయాలని బంగారుకుంట తండ బంగారు నాయక్ అన్నారు

## విఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** విఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని మండలంలోని రాజపేట తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫౌండర్ స్థానిక సర్పంచ్ కోడాల వెంకట్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఆయన ఇచ్చిన పిలుపుమేరకు యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయడం గొప్ప విషయం అన్నారు. సమయానికి రక్తం అందక ప్రజలు చనిపోయిన సందర్భాలు చాలానే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడాల అల్వాల్ రెడ్డి రక్తదానం చేసి ప్రారం భించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడితే కుటుంబం రోడ్డు మీద పడుతుందని అటువంటి పరిస్థితుల్లో రక్తదానం మరొక జీవితానికి ఉపయోగపడుతుందని సర్పంచ్ ఈసందర్భంగా పేర్కొన్నారు.రక్తదానంచేసిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమాను అందజేస్తున్నట్లు నిర్వాహకులు విఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల యువత, ప్రజలు భారీగా హాజరయ్యారు.

# సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి



**సంస్థాన్ నారాయణపూర్.మేజర్ న్యూస్:** ఈనెల 18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ కౌన్సిల్ సమావేశం స్థానిక మండల కేంద్రంలోని కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో అధికారంలో ఉన్న లేకపోయినా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కార్మికుల పక్షన పీడిత వర్గాల పక్షన నిలబడి ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని ఆయన అన్నారు. సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని నిజాం నవాబును ఎదిరించి నిజామును గద్దె దింపే వరకు పోరాటం చేసిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని ఆయన కొనియాడారు. పార్లమెంట్ వేదికగా ఎన్నో చట్టాలను తయారు చేయించడంలో ముఖ్యంగా ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడం లో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఇంత త్యాగాల చరిత్ర కలిగిన పార్టీగా ఈ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఖమ్మం నగరంలో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, కార్మికులు కర్షకులు, వామపక్ష మేధావులు, పెద్ద ఎత్తున తరలి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కొతులాపురం సర్పంచ్ కురుమిద్ద వినోద, పందుల యాదగిరి, గుండు నరసింహ, బైకని రాజు, కొప్పు సుధాకర్, దుబ్బాక కిషన్, కరెంటోతూ మోత్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు ఆధారాలు అందజేసిన నోటీసులు అందుకున్న ఇండ్ల యజమానులు



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పెద్ద చెరువును సుమారు 200 ఎకరాలకు పైగా ఆక్రమించుకొని 372 మంది ఇల్లు అక్రమంగా నిర్మించారని గత నాలుగు రోజుల క్రితం మద్రాసు కు చెందిన గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నుండి వచ్చిన నోటీసులు అంశాన్ని ముందుగా సూర్యాపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. నోటీసులు అందుకున్న ఇండ్ల యజమానులు అందరూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంబడి కర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ ఇండ్లకున్న పట్టాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ మున్సిపల్ అధికారుల అనుమతి పత్రాలు ఇంటి పన్ను, నల్ల పన్నుల రసీదులు అన్ని జత చేసి అందరూ కలిసి గురువారం తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి అధికారులకు అందజేశారు. నోటీసులు అందుకున్న యజమానులు ఇచ్చిన ఆధారాలకు తాసిల్దార్ తిరిగి రిసీవింగ్ రసీదును వారికి అందజేశారు. కోర్టు ఇచ్చిన కడుగులోగా మిగతావారు కూడా తెచ్చిస్తే అని కోర్టుకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందమందికి పైగా నివాసాల యజమానులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తుంగతుర్తి మేజర్ న్యూస్:** శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ని తుంగతుర్తి మండల సూర్య రిపోర్టర్ పల్లా సత్యనారాయణ తో కలిసి ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ పత్రికల యొక్క పాత్ర సమాజంలో చాలా కీలకమైనవని, ప్రజల కష్టాలను, ఆకాంక్షలను ప్రభుత్వానికి వినిపించి వారి తరఫున నిలబడతాయన్నారు.ప్రజా సమస్యలను మరియు ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రికల యొక్క పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రజాదరణ పొందుతూ 20 సంవత్సరాల అనుభవం కలిగిన సూర్య దినపత్రిక నూతన సంవత్సరంలో మరింత ప్రజా దరణ పొందుతూ, విలువైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షంచారు. అనంతరం సూర్య దినపత్రిక యాజమాన్యానికి, నియోజకవర్గస్థాయి మండలాల విలేకరులకు, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో మండల రిపోర్టర్ పల్లా సత్యనారాయణ, మానాపురం సీనియర్ నాయకులు బానోతు రామ్ కోటి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను తొలగించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసే చెత్త డంపింగ్ కేంద్రంను ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చెత్త డంపింగ్ స్థలాన్ని మార్చాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు చేసే నిరసన కార్యక్రమాలకు సోమవారం నాడు సిపిఎం బృందం సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ సమీపంలో ఉన్న గుట్ట (కుందేటి ఏన) ప్రాంతంలో పట్టణంలోని చెత్త అంతా తీసుకువచ్చి పోయడం వల్ల ఈగలు, దోమలు పెరగడంతో పాటు ప్రజలు అంటు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చర్యలను మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకించింది సిపిఎం అని అన్నారు. చెత్త డంపింగ్ చేయడానికి ప్రత్యామ్నాయ స్థలాలు, మార్గాలను అధికారులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు అన్వేషించాలని కోరారు.దుర్వాసన , రోగాల బారిన ప్రజలు పడకుండా డంపింగ్ కేంద్ర స్థలాన్ని మార్చక పోతే రాజకీయాలకు అతీతంగా ఆందోళన, పోరాటాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,ఐతరాజు నర్సింహా, ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్,చొప్పరి లింగయ్య, అంబేద్కర్ వాది రుద్రవరం సునీల్,కాంగ్రెసు నాయకులు గంగాపురం లింగస్వామి,రెమిడాల నర్సింహా, బిజేపి నాయకులు కన్నెబోయిన మహా లింగం, బిఆర్ యస్ నాయకులు అమరోజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



**నాగారం, మేజర్ న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నాగారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు మండలంలో రోడ్డు భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు విద్యార్థులకు పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ప్రయాణ సమయంలో వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని వేగంగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయకూడదని తెలిపారు.బైక్ ర్యాలీ కార్యక్రమం నందు స్థానిక పౌరులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడడానికి సిద్ధంగా ఉన్నట్లు సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. సోమవారం మం డలంలోని యరగండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, విబికే లు, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, అంగన్వాడి, ఉపాధి హామీ, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది,వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం, మౌలిక వసతులు, మహిళల ఆర్థిక అభివృద్ధి తోపాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఏ వ్యవస్థలో లోటుపాట్లు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని పెద్దకొండురు గ్రామ సర్పంచ్ గుండెబోయిన శిరీష-ఇస్తారి యాదవ్ అన్నారు. మండల పరిధి పెద్దకొండూరు గ్రామపంచాయతీలోని గుడ్డోనిబావిలో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా దారి ఇరువైపుల కంపచెట్లను తొలగించారు. గ్రామంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, చిన్న జంగయ్య యాదవ్, అశోక్ యాదవ్, శ్రీశైలం యాదవ్,రవి యాదవ్,వెంకటేష్ యాదవ్, ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో మెరిసిన నిడమనూరు విద్యార్థులు

**నిడమనూరు, మేజర్ న్యూస్:**



నల్గొండలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో నిడమనూరు ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఈనెల 2,3వ తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో నిడమనూరు ఆదర్శ పాఠశాలకుచెందిన విద్యార్థులు సీనియర్, జూనియర్ సీనియర్ విభాదగాల్లో బహుమతులు గెలుపొందారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు డీఈవో బిక్షపతి బహుమతులు అందజేశారు. సీనియర్స్ విభాగంలో మొదటి తృతీయ బహుమతులను కే వెంకట్, డి .పృధ్వితేజ పొందారు. జూనియర్స్ విభాగంలో మొదటి ద్వితీయ బహుమతులను ఈ. పవన్ కుమార్, టి. శ్రీలక్ష్మి లు పొందారు.కుమార్ 8వ తరగతి జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతులు పొందారు. ఈనెల 7,8 ,9 తేదీలలో కామారెడ్డి లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు బహుమతులు పొందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ బి.నిర్మల, సైన్స్ ఉపాధ్యాయులు సైదులు, నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు, సంధ్య , చంద్రశేఖర్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు

### గ్రామ గ్రామాన జెండా ఎగువేసింది చలమల్లనే
### పార్టీ ఆదేశానుసారం ప్రకారమే చేరికలు
### క్షత్ర స్థాయిలో గడప గడప తిరిగిన వ్యక్తి కృష్ణారెడ్డి
### కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్



**మునుగోడు,మేజర్ న్యూస్:** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు మాజీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోనీ ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో రాష్ట్రంలో, ముఖ్యంగా మునుగోడులో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందనీ, పార్టీ లేదన్న భావన కలిగే పరిస్థితులు ఏర్పడటంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన వ్యక్తి చలమల్ల కృష్ణారెడ్డి అని అన్నారు. సంక్షభ సమయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను గ్రామ గ్రామాన జెండాలు ఎగురవేసి పార్టీ, దిమ్మలని కట్టించారన్నారు. నిస్వార్థంగా పార్టీ కోసం నిలబడిన నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. క్షత్ర స్థాయిలో గడప గడపకు తీరుగుతు కష్ట సమయంలో ప్రతి ఒక్క కార్యకర్త అధైర్యపడకుండా అండగా నిలబడినారని తెలిపారు. అలాంటి నికార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి కార్యకర్తకు తెలుసు అన్నారు. కష్టపడి పనిచేసినా 2024 ఎన్నికల్లో పార్టీ టైట్ దక్కకపోవడంతో కొంత అసంతృప్తితో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బీజేపీ నుంచి బరిలోకి దిగారన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారడం సహజం అన్నారు.ఎన్నికల అనంతరం ఆ పార్టీకి రాజీనామా చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీప్దాస్ మున్షీ సమక్షంలో గాంధీభవన్‌లో తిరిగి తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లో చేరారు అని అందరికి తెలుసు విషయమే అన్నారు. అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కాదు అని అనడం అవివేకం అని వల్ల విజ్ఞతే వదిలివేస్తుమన్నారు.మునుగోడు నియోజకవర్గంలో గత ఏడాదిన్నర కాలంగా పార్టీ అభివృద్ధి కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కాదని చెప్పే నైతిక హక్కు ఎవరికీ లేదనీ మండి పడ్డారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క నాయకుడు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న చలమల్ల కృష్ణారెడ్డిని ఇకపై కాంగ్రెస్ పార్టీ కాదని ఎవ్వరూ మాట్లాడే అర్హత ఎవరికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడు ఆయనపై విమర్శలు చేస్తున్న నాయకుడే ఒకప్పుడు చలమల్ల కృష్ణారెడ్డి వెంట ఉండి, ఆ తర్వాత స్వార్థ ప్రయోజనాల కోసం పూటకో మాట మాట్లాడతుండటటం విడ్డూరంగా ఉందన్నారు.ఒక్కప్పుడు ఆయన చొరవతోనే ప్రజా ప్రతినిధి అయ్యారని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.ఎప్పుడూ ఒకే విధమైన స్థిరమైన వైఖరితో మాట్లాడితేనే ప్రజల్లో దీర్ఘకాలం నాయకుడిగా నిలబడగలరన్నారు. ఇప్పటికైనా నలుగురికి సహాయ సహకారాలు అందిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి గారిపై అసత్య ప్రచారాన్ని మానుకోవాలనీ లేని పక్షంలో తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు.ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. పార్టీ కోసం అందరం మునుగోడు నియోజకవర్గంలో కలిపోవాలని సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయితగోని సైదులు, సురిగి రమేష్ గౌడ్,అన్నం శ్రీశైలం, పాలుట్ల కుమార్,ఈరటి చెన్నయ్య యాదవ్, మునుకుంట్ల శ్రీను గౌడ్, మునుకుంట్ల బలరాం గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, మును కుంట్ల కుమార్ గౌడ్, బోయపల్లి శీను, వేముల నరసింహ గౌడ్,సురిగి లింగయ్య గౌడ్, ఎంజాల మధు, చేపూరి కిరణ్,నూతనకంటి లింగస్వామీ పాల్గొన్నారు.

# మీసాల కాశయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలి



**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మరియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కాశయ్య నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడేవారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినారని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. జూలకంటి రంగారెడ్డి. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పారేపల్లి శేఖర్ రావు ఎంపీపీ గా ఉన్న సందర్భంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశాడని ఆ కాలంలో గ్రామం లోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు అంతేకాకుండా పదవి ఉన్నా లేకున్నా ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని తెలిపారు అంతేకాకుండా దళిత బహుజన రైతు కూలీల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మీసాల కాశయ్య అని ఆయన కొనియాడారు ఎర్రజెండా ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయ సాధన అంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎర్రజెండా పోరాట ఫలితంగా ఆనాడు యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని నేడు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ మన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ జిరాంజీ అనే పేరు మీద ఒక స్కీం లాగా తీసుకువచ్చే విధంగా పార్లమెంట్లో బిల్లును ఆమోదించిందని ఇది వ్యవసాయ కూలీలకు తీవ్రమైనటువంటి నష్టాన్ని చేకూరుస్తుందని వెంటనే ఆ బిల్లును రద్దుచేసి యధావిధిగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరంతరం వ్యవసాయ కూలీలు రైతులు యువజనలు మహిళలు మీద వృత్తుల్లో పనిచేసే వారి సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం నన్నెపంగా రమేష్ పరంగి కృష్ణ పాత కోటి వెంకటి మాతంగి జాన్ దేవరకొండ దేవేందర్ సామిల్ మరియు కాశయ్య భార్య బిక్షమ్మ కుమారుడు చంటి మరియు కూతుర్లు అల్లుళు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి




**కోదాడ, మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా దినోత్సవం సందర్భంగా సోమవారం మండల లీగల్ సర్వీసు కమిటీ ఆధ్వర్యంలో జడ్జీలు,న్యాయవాదులుట్రాఫిక్ పోలీసులు ,పారాలీగల్ వాలంటీర్లు,డ్రైవర్లు కోదాడ కోర్టు నుండి గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకురోడ్డు సురక్ష అభియాన్ లో భాగంగా రోడ్డు భద్రతపై, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. రోడ్డు సేఫ్టీ మెథడ్స్ పాటించాలన్నారు.రోడ్డుకు ఎడమవైపున డ్రైవ్ చేయాలని, మద్యం సేవించిగాని,ట్రిపుల్ రైడ్ గాని చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రతా విషయంలో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.భవ్య,1వ,2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఉమర్, జాకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,కోడూరు వెంకటేశ్వరరావు,చలం,గట్ల నర్సింహారావు, రహీం, పాషా,బండి వీరభద్రరావు, ట్రాఫిక్ ఎస్.ఐ. అంజిరెడ్డి,హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ,కోర్టు,పోలీసు సిబ్బంది మరియు మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది మౌనిక, ఫర్వీన్,శైలజ వాలంటీర్లు మజార్, సైదమ్మ, విజయరావు ,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పై రాజకీయ పార్టీలతో అధికారుల సమావేశం




**కోదాడ , మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమాదేవి ఆర్డిఓ సూర్య నారాయణ ల ఆధ్వర్యంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1-10- 2025 ఓటర్ల జాబితా ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో 1-10-2026 నాడు ప్రచురించడం జరిగిందని రాజకీయ పార్టీలు ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, అనంతరం ఈనెల 10న తృతీయ జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికల షెడ్యూలు వచ్చేనాటికి పోటీ చేయదలచుకున్న అభ్యర్థులు కొత్తగా బ్యాంక్ అకౌంట్ ను తెరవాలని, మున్సిపాలిటీలో వివిధ పన్నుల నో డ్యూ సర్టిఫైట్, పులద్వీకరణ పత్రాలను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వంగవీటి రామారావు, పాలూరు సత్యనారాయణ, ఎస్కే లతీఫ్, ఏం ముత్యాలు, లక్ష్మణ్, పరశురాం, వీరస్వామి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా కలుపుమందు ఉచితంగా పిచికారి




**త్రిపురారం, మేజర్ న్యూస్:**త్రిపురారం మండలం నీలయగూడెం గ్రామానికి చెందిన 35 మంది వరి విత్తనం విధానం సాగు చేస్తున్న ఎస్బీఐ ఫౌండేషన్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి స్ ర్ కార్యక్రమంలో భాగంగా,భారత వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్‌ఉఐఐఆర్ఆర్) ఆధ్వర్యంలో నేరుగా విత్తనం వరి విధానం డి సి ర్ ప్రాజెక్టును అమలు చేస్తోంది.ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు ఆధ ునిక సాంకేతికతలు అందించి,వరి సాగును సుస్థిరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా,విత్తనం వరి సాగు చేస్తున్న 35మంది లబ్ధిదారుల పొలాల్లో, ప్రధాన సమస్యగా ఉన్న కలుపు నియంత్రణ కోసం డ్రోన్‌ద్వారా కలుపుమందు ఉచితంగా పిచికారిచేయడం జరిగింది.ఈ డ్రోన్ సాంకేతికత వల్ల కూలీల వ్యయం తగ్గడంతో పాటు,తక్కువ సమయంలో సమర్థవంతమైన కలుపు నియంత్రణ సాధ్యమైందని రైతులు తెలి పారు. ఈ కార్యక్రమంలో కేవీకే కాంపసాగర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. చంద్ర శేఖర్,భారత వరి పరిశోధనా సంస్థ నుంచి రిసెర్చ్ అసోసియేట్ డా.కవి రాజు, నీలాయిగూడెం గ్రామ రైతు కంచి సోమయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు నేరుగా విత్తనం వరి సాగులో ఆధునిక యాంత్రీకరణ,డ్రోన్ వినియోగం, కలుపు నియంత్రణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఎస్బీఐ ఫౌండేషన్ సి స్ ర్ కార్యక్రమాల ద్వారా రైతులకు సాంకేతిక సహాయం అందించడం వల్ల,వరిసాగులో ఖర్చులు తగ్గి ఉత్పాదకత పెరుగుతుందని, రైతుల ఆదాయం మెరుగుపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# తప్పులతడకగా కోదాడ మున్సిపాలిటీ ఓటర్ల జాబితాలు

**కోదాడ, మేజర్ న్యూస్:** త్వరలో జరగనున్న కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల కోసం సిద్ధం చేసిన ఓటరు జాబితాలో అనేక తప్పులు తడకలు ఉన్నాయని, 15 సంవత్సరాలుగా మునిసిపాలిటీ పరిధిలో నివసించని వారి పేర్లు మరియు గడచిన ఐదు సంవత్సరాలలో చనిపోయిన వారి పేర్లు కూడా ఈ ఓటర్ల జాబితా లో ఉన్నాయి అని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ నయీమ్ అన్నారు. సోమవారం ఓటర్ల జాబితాలో తప్పులపై అధికారులకు వినతిపత్రం అందించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బూత్ లెవల్ ఆఫీసర్స్ వారి యొక్క అసమర్ధత కారణంగా కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులలో ఉన్నటువంటి ఓటర్ల జాబితాలో తప్పులు, తడకలు ఓటర్ల జంపింగ్ బోర్డర్ లైన్ క్రాస్ చేస్తూ ఒక వార్డులో ఉన్నటువంటి ఓట్లు మరియొక వార్డులోకి మరియొక వార్డులో ఉన్నటువంటి ఓట్లు రెండు వార్డుల అవతల ఈ విధంగా అనేక తప్పులు తడకలతో ఓటర్ల జాబితాలను సిద్ధంచేశారని విమర్శించారు. మునిసిపల్ కమిషనర్ వాటిని మీరు పరిశీలించుకొని రెండు మూడు రోజులలో మాకు తెలియచేయాలని చెబుతూ ఎన్నికలు తొందరలోనే వస్తాయి, మాకు ఉన్న రూల్స్ ప్రకారం మేము కొనసాగిస్తామని కరాకండిగా మున్సిపల్ కమిషనర్ చెప్పటం బాధాకరమన్నారు. తక్కువ కాలంలో ఓటర్ల జాబితాను సరి చేయటా నికి సమయం చాలదు కాబట్టి



వీటిని మునిసిపల్ అధికారులు, బూత్ లెవల్ ఆఫీసర్స్ పూర్తిగా పరిశీలన చేసి సరైనటువంటి ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ మున్సిపాలిటీ అధికారుల కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య గౌడ్, చీమ శ్రీనివాసరావు, బొజ్జ గోపి, కుదుముల సైదులు, గుండె రాజేష్, గడ్డం యేసు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన గండు బస్వయ్య యాదవ్

**బీబీనగర్,మేజర్ న్యూస్:** ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా బాధ్య తలు స్వీకరించిన అక్షంశ్ యాదవ్ ను శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడు గండు బస్వయ్యయాదవ్సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పిఆర్టియు కేలండర్ ఆవిష్కరణ

మేళ్లచెరువు, మేజర్ న్యూస్:



మేళ్లచెరువు మండలం కస్తూరిబా పాఠశాలలో 2026 సంవత్సరంనకు సంబంధించిన పిఆర్టియు క్యాలెండర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు పిఆర్టియు శాఖ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు రాష్ట్ర బాధ్యులు నరసయ్య పాఠశాల ఎస్ఓ గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరాశలో సూర్యాపేటలో కాంగ్రెస్ కార్యకర్తలు

## ఒకే గ్రూపులో రెండు వర్గాలు వద్దు.. ఒక పార్టీ గా కలిసి పని చేద్దాం

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:

సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలు అందరూ నిరాశలో ఉన్నారని తండు శ్రీనివాస్యాదవ్ అన్నారు. సోమవారం వారి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1983 వ సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన కార్యకర్తలు సీనియర్లను అగౌరపరిచి మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్ష నటరాజన్, తెలంగాణ శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ లు పార్టీలో ఐదు నుండి ఆరు సంవత్సరాలు కష్టపడ్డ వాళ్లకే టికెట్లు ఇవ్వాలని, ఇప్పుడు కొత్తగా వచ్చిన వాళ్లకు టికెట్ ఎలా ఇస్తారు అని అన్నారని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ల అభ్యర్థుల కోసం ఒక కమిటీ వేయాలని, ఆశావాహులందరూ కమిటీ అభ్యర్థులను ఎన్నిక చేయాలి కానీ నేనే రాజు, నేనేమంత్రి అదేవిధంగా స్వార్థ రాజకీయాలు



చేస్తున్నారని అన్నారు. ఎన్ఎస్ ఐ ఫౌండర్ లేకపోతే కాంగ్రెస్ పార్టీ లేదు అని అన్నారు. ఈరోజు భజన చేస్తున్న నాయకులు ఏనాడు కాంగ్రెస్ పార్టీలో కనిపించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమానత్వం ఉండాలని అన్నారు. గతంలో టిడిపి, బిఆర్ఎస్ లో ఉన్న వాళ్లే ఇందిరమ్మ కమిటీ సభ్యులు గా కూడా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఉంటే పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. సీనియర్ నాయకులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. బడుగుబలహీన వర్గాలకు పూర్తి అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో యాదవులు లేని మంత్రిమండలి లేదు అని ఇప్పుడు ఒక్క యాదవు కు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. నేను బీసీని నాకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వండి అనే వాళ్లని కాకుండా 40 సంవత్సరాల నుండి పార్టీలో పని చేసిన బీసీ వాళ్లకు మాత్రమే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని అన్నారు. సూర్యాపేట జిల్లాకు సంబంధించిన అన్ని పదవులు ఓసీలకు పోతే బీసీలకు ఒక్క పదవి రాలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రటరీ రవిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు వేదాస్ వెంకయ్య, దోసపాటి గోపాల్, మాచి మార్కెట్ చైర్మన్లు నేను, తూముల భుజంగరావు ఇలా చాలామంది ఉన్నారని అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేద్దాం అని అన్నారు. మా పంతమే నెగ్గాలి మేము చెప్పిందే వినాలి అనే విధంగా చేస్తే మన కార్యకర్తలే మనకు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. నాకు వ్యక్తిగతంగా ఎవరితోని విభేదాలులేవుఅని నేనుఎవరితో అయినా కలిసి పని చేస్తానని అన్నారు. సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి మమ్మల్ని పిలవపోవడానికి కారణం ఏమిటి అని ఆయన అన్నారు. సీనియర్లకు కచ్చితంగా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

# స్వామివారి సేవలో శ్రీరంగపురం స్వామీజీ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న శ్రీ శ్రీ శ్రీ పర్వక్కొట్టాయి చిన్న ఆండవన్ స్వామీజీ శ్రీమద్ ఆండవణ్ పౌండరిక పుర ఆశ్రమం శ్రీరంగపురం స్వామీజీ వారికి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదములు ఆలయ వంశ పారం పర్య ధర్మకర్త శ్రీ భాస్కరాయని నరసింహ మూర్తి తీర్థ ప్రసాదము అందజేశారు. అనంతరము వేదపండితులు వేద పఠనము గావించారు.

# దేశ సంపదను దోచే వారిపై పోరాటం ఆగదు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:

శతాబ్ది వారసత్వ పోరాటం సిపిఐది అని దేశ ప్రజా సంపదను దోచే కార్పొరేట్ వ్యవస్థపై పోరాటం ఆగదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ అన్నారు. ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ శత వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభ సన్నాహక సమావేశం సోమవారం సిపిఐ కార్యాలయంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సిపిఐ మతతత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న శక్తులపై100 రెట్ల లక్ష్యంతో ఉద్యమిస్తుంద న్నారు .దైంతు, కార్మిక శ్రమ జీవుల హక్కులకు విఘాతం కలిగిస్తున్న శక్తులను ఎదురొడ్డి పోరాడేది సిపిఐ అని తెలిపారు. ప్రజాస్వామ్య లౌకిక అంశాలకు అనుకూలమైన పార్టీలను ఏకం చేసి రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రయత్నాలు దేశంలో జరుగుతున్నాయని వాటిని సిపిఐ సమర్థవంతంగా ఎదుర్కొంటుందన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి పెట్టుబడిదారీ కార్పొరేట్ దోపిడీ వ్యతిరేక విధానాలకు జరిగినా అనేక పోరాటాలలో కమ్యూనిస్టుల త్యాగాలు జాతి ఏనాడు మరువ లేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజులలో రైతుల కార్మికుల పేదల హక్కుల కోసం సిపిఐ



నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈనెల 18న ఖమ్మంలో లక్షలాదిమందితో సిపిఐ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, కొప్పోజుసూర్యనారాయణ,మామిడి వెంకయ్య, యల్లా వుల రమేష్, సోమగాని కృష్ణ జడ,వెంకన్న,ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, యల్లావుల ఉమా,జక్కుల శ్రీను పాల్గొన్నారు.

# హామీ ఇచ్చారు.. నీటి సమస్యను తీర్చారు..



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో నాకు ఒక్కసారి ఓటు వేయండి. అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ.. నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ చెప్పిన మాట ప్రకారంగా ప్రమాణ స్వీకారం, చేపట్టిన మొదటి రోజు నుండే గ్రామ ప్రజలతో తిరుగుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను వార్డు సభ్యులతో పరిష్కరిస్తూ ప్రతినిత్యం ఉదయం నాలుగు గంటల నుండి గ్రామపంచాయతీ ఆవరణలో ముందుండి. గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై పనులను నిమగ్నమగుతున్నారు. సోమవారం వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని, పలు వార్డుల్లో ఉన్న తాగునీటి సమస్యగురించి గ్రామపంచాయతీ సిబ్బందితో పనులు ప్రారంభించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సేంద్రియ వ్యవసాయం ద్వారా నేలసారవంతం




**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** భూసారాన్ని పెంపొందించుకోవాలంటే మరియు నాణ్యమైన పంటలతో పాటు స్థిరమైన దిగుబడులను సాధించాలంటే సేంద్రియ ఎరువుల వినియోగం అత్యంత అవసరమని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్ మెంట్, రాజేంద్రనగర్, హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ అన్నారు. సోమవారం నాడు కేవీకేఉగడ్డిపల్లిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతుల కోసం నిర్వహించిన ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలంగా రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేలలో సేంద్రియ కర్బన్ శాతం తగ్గి, నేల జీవశక్తి దెబ్బతింటోందని తెలిపారు. సేంద్రి య వ్యవసాయ విధానాలు అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ట్రైనింగ్ మాన్యు వల్ కిట్, జీవన ఎరువులు, పప్పు పిండి, బెల్లం, వేస్ట్ డీకంపోజర్ తదితర సేంద్రియ ఇన్‌పుట్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు ప్రోగ్రామ్ డైరెక్టర్ డా. యం. బాలకృష్ణన్ మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయ విశిష్టత, దాని ద్వారా కలిగే ఆర్థిక లాభాలు, తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయగల మార్గాలు, అలాగే సేంద్రియ ఉత్పత్తుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చని రైతులకు వివరించారు. కేవీకే గడ్డిపల్లి ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ డి. నరేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం అధికంగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వల్ల నేల గుల్లబారిపోవడం, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం, సూక్ష్మజీవుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. కాబట్టి రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని సూచించారు. అలాగే కేవీకే గడ్డిపల్లిలో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, విస్తరణ కార్యకలాపాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ , ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. యం. బాలకృష్ణన్, కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్,సి.హెచ్. నరేష్, ఎ. కిరణ్, డి. ఆదర్శ్, డా. పి. అక్షత్ సాయి, ఎన్. సుగంధి 50 మంది రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు ఓ వరం



**మునుగోడు,మేజర్ న్యూస్:** నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఓ వరం లాంటిదని వెల్మకన్నె సర్పంచ్ రావుల స్వప్న రమేష్ అన్నారు. సోమవారం మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండల వెల్మకన్నె గ్రామానికి చెందిన వరికుప్పల యాదగిరి కుమారుడు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఇబ్బంది పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.36 వేల రూపాయలు సిఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా స్వప్న రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు టేకుమట్ల శ్రీరాములు, వరికుప్పల మహేష్, నరసింహ, పాపయ్య, శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ







**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** నిష్పక్షపాతమైన వార్తలతో సామాజిక అభివృద్ధికి దోహదపడేది సూర్య తెలుగు దినపత్రిక అని నేరేడుచర్ల ఎమ్మార్వో జా సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం లోసూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల సూర్య రిపోర్టర్ కొప్పు రామకృష్ణ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల సమస్యలను,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక ప్రజాపక్షంగా నిలబడి, ప్రతి నిత్యం వినూత్నమైన వార్తలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో కూడా పత్రిక మరింత ప్రజాదరణ పొందుతూ, విలువైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో సూర్య దినపత్రిక ని ఆవిష్కరిస్తున్న ఎస్సై రవీందర్ నాయక్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిజాయి తీతో కూడిన వార్తలతో తీసుకువస్తున్నందుకు అభినందించారు. మండల రిపోర్టర్ కొప్పు రామకృష్ణ గౌడ్ సతీష్ కంపసాటి అంజయ్యపాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**బీబీనగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా గౌరవాన్ని పెంచే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రాముని గుండ్ల తండాలో సర్పంచ్ బానోతు గోపి నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుం దని ఆయన అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణి శ్రీనివాస్ నాయక్,వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మైనర్ లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు..



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** మైనర్ లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని మూడు సంవత్సరాల వరకు లైసెన్స్ రాదని డ్రంకన్ డ్రైవ్ లో దొరికితే జైలు పాలఅవతారని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. సోమ వారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూర్యా పేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ కే నరసింహ ఆదే శాల మేరకు ప్రతిరోజు రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 నిర్వహిస్తున్నామని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేసి రోడ్డు యాక్సిడెంట్లకు పాల్పడవద్దని, రోడ్డు యాక్సిడెంట్ జరిగితే మీ కుటుంబం రోడ్డు మీద పడుతుందని, రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం వాహనాలను నడపాలని అతివేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాల న్నారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని కోరారు. కార ంలో ప్రయాణిస్తున్నప్పుడు అందరూ సీట్ బెల్ట్ పెట్టుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చు అని సూచించారు.

# సమస్యలపై సర్పంచ్ సర్వే



**మునుగోడు,మేజర్ న్యూస్:** కల్వకుంట్ల గ్రామంలో సమస్యలన్నింటినీ గుర్తించి పరిష్కారం కొరకై సోమవారం గ్రామ సర్పంచ్ సింగపంగ లక్ష్మమ్మ ఎల్లయ్య ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. గ్రామంలో వీధి దీపాలు, అలాగే శిథిలావస్థ లో ఉన్నటువంటి కరెంటు స్తంభాలను గుర్తించామని అన్నారు. రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలు బాగా ఎదిగాయని వాటిని తక్షణమే తొలగించే ఏర్పాట్ల ను చేస్తామని తెలియజేశారు. గ్రామంలో డ్రైనేజీలలో చెత్త పేరు పోయిందని, వీటన్నింటిని త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలను అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఐతగోని యాదయ్య, మేక ప్రత్యూష నవీన్ రెడ్డి, మేక మాధవి ప్రదీప్ రెడ్డి, గ్రామ పెద్దలు నారబోయిన నరసింహ, మాదరబోయిన పరమేష్, సింగపంగా అశోక్, మేక బాసిరెడ్డి, పగిళ్ల మధు, సింగపంగా యాదయ్య, క లింగస్వామి, నార బోయిన లాలు, కట్ట రామకోటి గ్రామ యువకులు ఇరుగుదొండ్ల గణేష్, చేకూరి ప్రేమ్ సాగర్, నారబోయిన పవన్, కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూ మం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీదేవినికొలుస్తూ శివాలయం ప్రధాన అర్చ కులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రా లతో ,ప్రత్యేకంగా అలశీకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రో చ్చారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.